
అన్నపురెడ్డిపల్లి: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఆళ్లపల్లి: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


అశ్వారావుపేట రూరల్: వినతి ఇస్తున్న నాయకులు


అశ్వారావుపేట : వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై..
# భగ్గుమన్న బీఆర్‌ఎస్ శ్రేణులు

- 'రేగా' పిలుపుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ధర్నాలు
- కాంగ్రెస్ వచ్చి ఏడాదిన్నరైనా బ్లీచింగ్ చల్లే దిక్కులేదంటూ విమర్శలు
- 18 నెలలు దాటినా పంచాయతీ ఎన్నికలు పెట్టకపోవడంపై నిలదీతలు
- పల్లెల్లో పారిశుధ్యం లోపంపైనా, గ్యారెంటీ హామీల్లో మోసంపైనా ప్రశ్నలు
- పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకత లేమిపై మండిపాటు
- పల్లెలు, మండలాలు, పట్టణాల్లో ప్రభుత్వ అధికారులకు వినతిప్రతాలు

పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. పాలనా పగ్గాలు చేపట్టి ఏడాదిన్నర దాటినా పల్లెల్లో కనీసం బ్లీచింగ్ చల్లే దిక్కులేదంటూ ధ్వజమెత్తాయి. గత కేసీఆర్ ప్రభుత్వ పాలనలో పల్లెలన్నీ పచ్చదనంతో మెరిసిపోయాయని గుర్తుచేశాయి. కానీ నేటి రేవంత్ పాలనలో అవే పల్లెలు సమస్యలతో కునారిల్లుతున్నాయని ఆరోపించాయి. పల్లెల్లో పారిశుధ్య లోపాలపైనా, ఆరు గ్యారెంటీ హామీల మోసాలపైనా రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశాయి. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులోనూ పారదర్శకత లోపించిందంటూ మండిపడ్డాయి. పైగా నిరుపేదలను పక్కన బెట్టి అధికార పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారంటూ ధ్వజమెత్తాయి. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో పంచాయతీ ఎన్నికలు పెట్టే ధైర్యం కూడా లేకపోవడం సిగ్గుచేటని విమర్శించాయి. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా పల్లెలు, మండలాలు, పట్టణాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కరించాలని, అర్హులకే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు ఆ పార్టీ శ్రేణులన్నీ జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీలు, మండలాలు, పట్టణాల్లో సోమవారం ధర్నాలు నిర్వహించాయి. ఎక్కడికక్కడ ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు సమర్పించాయి. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టి ఏడాదిన్నర దాటినా పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పాలకవర్గాలు లేని కారణంగా పంచాయతీల అభివృద్ధి కుంటుపడుతోందని అన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్ చల్లించకపోవడం, మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం, చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించకపోవడం వంటి కారణాలతో పల్లెల్లో పారిశుధ్యం లోపించిందని ధ్వజమెత్తారు. దీనికితోడు వర్షాలు కురుస్తుండడంతో పల్లెల్లో వ్యాధులు విజృంభిస్తున్నాయని అన్నారు. వీటి నివారణ కోసం ప్రభుత్వం చేపట్టిన చేపట్టిన దిక్కులేదని దుయ్యబట్టారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకత లేదని, జాబితాల నిండా అనర్హులేనని విమర్శించారు.

*-నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూన్ 23*


ఇల్లెందు రూరల్ : ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, దిండిగాల, బీఆర్‌ఎస్ నాయకులు


అశ్వాపురం: ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మణుగూరు టౌన్: ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


రామవరం: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


టేకులపల్లి: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ములకలపల్లి: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కరకగూడెం: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నేతలు


గుండాల: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


బూర్గంపహాడ్: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నేతలు


దుమ్ముగూడెం: వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


చర్ల : వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


దమ్మపేట: వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## బ్యాంకర్లు 'రైతుభరోసా' ఆపొద్దు..

టేకులపల్లి, జూన్ 23 : రైతుల అకౌంట్లలో పడిన రైతుభరోసా డబ్బులను బ్యాంకర్లు ఇవ్వకుండా నిలిపివేస్తున్నారని, వెంటనే రైతులకు డబ్బులు అందజేయాలని బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు అన్నారు. సోమవారం బొమ్మనపల్లిలో బ్యాంకర్లతో ఆయన మాట్లాడారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆ డబ్బులను ఎటువంటి కొర్రీలు పెట్టకుండా వెంటనే ఇవ్వాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

★ నేను తలారి వెంకట్, S/o. తిరుపయ్య, వృత్తి : కూలి, నివాసం : ఇ.నెం. 3-7-223/1, పంపింగ్‌వెల్ రోడ్, ఖమ్మం. ది. 01-09-2024న వచ్చిన వరదల్లో నా యొక్క ఇంటర్ ఒరిజినల్ సర్టిఫికెట్ (రి.నెం. 1843225503) పోయినది.

KMM-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## పేకాట స్థావరంపై దాడి..

పాల్వంచ రూరల్, జూన్ 23: మండలంలోని బసవతారక కాలనీ పంచాయతీ శివారులో పేకాట స్థావరంపై పాల్వంచ రూరల్ పోలీసులు సోమవారం దాడి చేశారు. బసవతారక కాలనీ పంచాయతీ కేఎల్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ సమీపంలో కొందరు యువకులు పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు పాల్వంచ రూరల్ ఎస్సై సురేశ్ తన సిబ్బందితో కలిసి సోమవారం సాయంత్రం పేకాట స్థావరంపై దాడిచేశారు. తొమ్మిది మంది జూదరులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.16,500 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## మా భూములను సాగు చేసుకుంటాం..

- రామన్నగూడెం గిరిజనుల యత్నం
- మరో రెండ్రోజులు ఆగాలని కోరిన అధికారులు

అశ్వారావుపేట రూరల్, జూన్ 23 : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ గిరిజనులు జిల్లా అధికారులు ఇచ్చిన గడువు పూర్తికావడంతో వారి భూములను స్వాధీనం చేసుకునేందుకు సోమవారం ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న అటవీ, పోలీసులు అధికారులు గిరిజనుల వద్దకు వచ్చి అదనపు కలెక్టర్ సెలవుల్లో ఉన్నారని, మరో రెండురోజుల్లో వచ్చి భూ సమస్యను పరిష్కరిస్తారని అప్పటివరకు ఆగాలని గిరిజనులకు నచ్చచెప్పారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్ర చేసి వెళ్లగా అదనపు కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు సోమవారం జాయింట్ సర్వే ప్రారంభిస్తారని చెప్పారని అధికారులకు తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని, విత్తనాలు వేయడం జాప్యం చేస్తే పంటలు పండవని ఆదివాసీ నాయకుడు మడకం నాగేశ్వరావు అధికారులకు వివరించారు. మరో రెండ్రోజుల్లో జాయింట్ సర్వే ప్రారంభిస్తారని అప్పటివరకు వివాదాలు లేకుండా ప్రశాంతంగా సమస్యను పరిష్కరించుకుందామని అటవీ అభివృద్ధి సంస్థ అధికారి చంద్రకళ చెప్పడంతో గిరిజనులు తిరిగి తమ నివాసాలకు తరలివెళ్లారు. కార్యక్రమంలో గిరిజనులు మడకం స్వరూప, మడకం కన్నారావు, కోర్స శ్రీను, మాడి సీతారాముడు, నారం రాజకుమారి, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.


సాగు చేసుకునేందుకు వెళ్లిన గిరిజనులు

## ఆదివాసీ ఆడబిడ్డలకు న్యాయం జరిగే వరకూ పోరాటం

**దాడికి పాల్పడికి అటవీ అధికారులు, సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలి**

**కోసగుంపు ఆదివాసీ గిరిజన మహిళలను పరామర్శించిన తెలంగాణ జాగృతి సంస్థ రాష్ట్ర నేత కిషన్‌నాయక్**

బూర్గంపహాడ్, జూన్ 23 : పోడు భూముల విషయంలో ఆదివాసీ ఆడబిడ్డలపై అటవీ శాఖ అధికారులు విచక్షణా రహితంగా దాడి చేయడం అమానుషమని, వారికి న్యాయం చేయడానికి కవితక్కతో కలిసి పోరాటాలు చేస్తామని తెలంగాణ జాగృతి సంస్థ రాష్ట్ర నాయకుడు కిషన్‌నాయక్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి బీట్‌లోని కోసగుంపులో మూడు రోజుల క్రితం అటవీ శాఖ అధికారుల దాడిలో గాయపడిన ఆగివాసీ గిరిజన మహిళలను సోమవారం ఆయన పరామర్శించారు. దాడి గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలపై అటవీ అధికారుల దాడిని ట్విట్టర్ వేదికగా తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖండించారని, ఆమె ఆదేశాల మేరకు గిరిజన కోసగుంపును సందర్శించి బాధితులను పరామర్శించినట్లు తెలిపారు. పోడు చేసుకుని బతుకుతున్న వారు మహిళలు అని చూడకుండా దుస్తులు చింపి దాడి చేయడం సిగ్గుమాలిన చర్య అని, అటువంటి అధికారులు, సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డీఆర్వో నాగరాజు అనే వ్యక్తి గతంలో ఇదే రేంజ్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడని, అలాంటి అధికారికి మళ్లీ ఇదే రేంజ్‌లో పోస్టింగ్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తూ.. ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు అండగా ఉన్నారా? అని ఆరోపించారు. దాడికి రెండు రోజుల ముందే గిరిజనుల వద్దకు వచ్చి ఇంటికి రూ.2 వేల చొప్పున 30 కుటుంబాల నుంచి రూ.60 వేలు తీసుకున్నాడని, అక్కడే బీర్లు తాగి నాటుకోడితో భోజనం చేసి వెళ్లినట్లు తనకు గిరిజనులు చెప్పారని, ఇంత అమానుషం ఎక్కడైనా ఉంటుందా? అని ఆయన మండిపడ్డారు. ఇక్కడి గిరిజనులు 25 ఏళ్ల క్రితం నుంచే పోడు భూములు సాగు చేసుకుంటుంటే ఇప్పుడు యంత్రాలతో వెళ్లి అడ్డుకోవడం ఏమిటని ఆయన అని ప్రశ్నించారు. ఆయన వెంట సేవాలాల్ సేన రాష్ట్ర కో-కన్వీనర్ బానోత్ హుస్సేన్‌నాయక్, గిరిజన సంఘ నాయకులు ఉన్నారు.


మహిళలను పరామర్శిస్తున్న కిషన్‌నాయక్

## గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

పర్ణశాల, జూన్ 23: మండలంలోని చిన్ననల్లబెల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. హెచ్‌ఎం మోత్కూరి ప్రేం సాగర్ తనకు నీరసంగా ఉందని ఆదివారం భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. హెచ్‌ఎం మృతికి మండల విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

## అశ్వాపురం తహసీల్దార్‌గా మణిధర్

అశ్వాపురం, జూన్ 23: అశ్వాపురం మండల తహసీల్దార్‌గా మణిధర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన రాజారావును కలెక్టర్ కలెక్టరేట్‌కు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో భద్రాచలం ఐటీడీఏ ఆర్‌వోఎఫ్‌ఆర్ డీటీగా పనిచేస్తున్న మణిధర్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.

## జేసీబీ సీజ్

ములకలపల్లి, జూన్ 23 : నిబంధనలకు విరుద్ధంగా అటవీప్రాంతంలో పనిజేస్తున్న జేసీబీని అటవీశాఖ అధికారులు సీజ్ చేసిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. ములకలపల్లి రేంజర్ రవి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ముత్యాలంపాడు బీట్ పరిధిలోని పోడు భూముల్లో చెట్లను తొలగిస్తున్నానే సమాచారం మేరకు దాడి చేసి జేసీబీని సీజన్ చేసినట్లు రేంజర్ తెలిపారు.

## పోక్సో కేసు నమోదు

ఇల్లెందు, జూన్ 23 : ఇల్లెందు పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్టేషన్ బస్తీలో 12 సంవత్సరాల బాలికతో ఓ వివాహితుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన చోటుచేసుకుంది. ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందు స్టేషన్‌బస్తీకి చెందిన బాలిక తన సోదరుడితో కలిసి గత రాత్రి 9:30 గంటల సమయంలో కిరాణషాపునకు వెళ్తున్నారు. అదే బస్తీకి చెంది పాతికేళ్ల వివాహితుడు బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాలిక సోదరుడు ఇంటికెళ్లి కుటుంబ సభ్యులకు తెలపాడు. సోమవారం ఉదయం బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## కొత్త స్టేడియం నిర్మిస్తాం..


క్రీడా జ్యోతిని వెలిగించి రన్‌లో కలెక్టర్, ఎమ్మెల్యే, క్రీడాకారులు

ఒలింపిక్ డే రన్ ప్రారంభంలో ఎమ్మెల్యే కూనంనేని, కలెక్టర్ జితేశ్

కొత్తగూడెం టౌన్/ పాల్వంచ రూరల్, జూన్ 23: రాబోయే రోజుల్లో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో 50 ఎకరాల్లో అన్ని రకాల హంగులతో కొత్త స్టేడియాన్ని నిర్మిస్తామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన, క్రీడల శాఖ, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఒలింపిక్ డే రన్ 2025ని సోమవారం నిర్వహించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు సాగిన ఈ ఒలింపిక్ ర్యాలీలో టార్చ్ (జ్యోతి)ని కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌తో కలిసి ఎమ్మెల్యే వెలిగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. డీవైఎస్‌వో పరంధామరెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉల్వనూరుకు ఆర్టీసీకి బస్సు**

పాల్వంచ నుంచి ఉల్వనూరుకు నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఆర్టీసీ డీఎం దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'కొత్తగూడెం ఏరియా'లో డైరెక్టర్ (పీపీ) పర్యటన

రామవరం, జూన్ 23: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సోమవారం పర్యటించారు. ముందుగా జీఎం కార్యాలయాన్ని సందర్శించారు. ఏరియా జీఎం, అధికారులు కలిసి డైరెక్టర్‌కు అందించి స్వాగతం పలికారు. నూతనంగా అనుమతులొచ్చిన వీకేవోసీ ఉపరితల గని సర్వే మ్యాపులను డైరెక్టర్ పరిశీలించారు. జీకేవోసీ పీవో శ్రీరమేష్‌తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం రైల్వే సైడింగ్ పనులను సమీక్షించారు. ఉన్నతాధికారులు శాలెంరాజు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, శ్రీరమేష్, తావుర్యా పాల్గొన్నారు.

## ఐఐఓపీఆర్ శాస్త్రవేత్తలతో విచారణ జరిపించండి
### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుసేన్


విచారణ చేస్తున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుసేన్

దమ్మపేట రూరల్, జూన్ 23 : జన్యులోపాలతో కాత కాయని పామాయిల్ తోటలను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రిసెర్చ్(ఐఐఓపీఆర్) శాస్త్రవేత్తలతో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుసేన్ ఆయిల్‌ఫెడ్ ఎండీ, ఉద్యానశాఖ సంచాలకులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని దిల్‌కుష్ అతిథిగృహంలో సోమవారం హుసేన్ గిరిజన రైతుల ఫిర్యాదు మేరకు కాత కాయని పామాయిల్ మొక్కల గురించి విచారణ నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, జగ్గారం గ్రామానికి చెందిన కారం శ్రీరాములుతోపాటు మరికొంత మంది గిరిజన రైతులు 2018లో వేసిన పామాయిల్ మొక్కలు ఏడేళ్లు గడుస్తున్నా కాత కాయలేదు. దీనిపై ఉద్యాన, ఆయిల్‌ఫెడ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదు. శ్రీరాములతోపాటు మరి కొంతమంది గిరిజన రైతులు జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టి అధికారుల, రైతుల ఇరువాదనలు విన్న హుసేన్ బాధిత రైతుల తోటలను శాస్త్రవేత్తల బృందంతో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విచారణకు హాజరైన వారిలో ఆయిల్‌ఫెడ్ ఓఎస్డీ అడపా కిరణ్‌కుమార్, రైతులు కారం శ్రీరాములు, మడివి బాలరాజు, కోంద్రు మురళి, పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, చెలికాని వెంకటరావు హాజరయ్యారు.

## వంద పడకల ఆసుపత్రి స్థల పరిశీలన

ఇల్లెందు, జూన్ 23 : ఇల్లెందులో నిర్మించబోయే వంద పడకల ఆసుపత్రి స్థలాన్ని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పెద్ద మనస్సుతో ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లెందులో ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని జారీ చేసిన వంద పడకల ఆసుపత్రిని 18నెలలు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా పనులు పూర్తి స్థాయిలో మొదలుపెట్టకుండా తాత్సారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ లాల్‌సింగ్, ప్రమోద్, లక్ష్మీనారాయణ, జబ్బర్, గాజి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మణుగూరు టౌన్, జూన్ 23: సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీహెచ్‌వో డాక్టర్ రవిబాబు అన్నారు. సోమవారం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని ఆయన సందర్శించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ సాయిమోహన్ యాదవ్‌ను ఆర్‌ఎంవోగా నియమిస్తూ డీసీహెచ్‌వో రవిబాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ సునీల్, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

గుండాల, జూన్ 23: జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆదివాసీలకు, వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టారు. కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్) జి నరేందర్ చేతులమీదుగా 100 మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ కాపీలను సోమవారం అందజేశారు. ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, గుండాల సీఐ లోడిగ రవీందర్, ఎస్ఐ సైదా రహూఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మా గ్రామాన్ని పట్టించుకోండి మహాప్రభో..!
### వెంకటియాతండా గ్రామస్తుల నిరసన

చంద్రుగొండ, జూన్ 23 : మా గ్రామాన్ని పట్టించుకోండి సారూ అంటూ వెంకటియాతండా గ్రామస్తులు సోమవారం నిరసన తెలిపారు. వివరాల్లోకెళ్తే.. చంద్రుగొండ మండలంలోని వెంకటియాతండా గ్రామంలో డ్రైనేజీ లేక రోడ్డుపై మోకాళ్లలోతు బురదనీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతున్నది. సమస్యను గ్రామ, మండల స్థాయి అధికారులకు తెలియజేసినా పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు, బీఆర్‌ఎస్ నాయకులు బురదలో నిలబడి నిరసన తెలిపారు. పంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరణ గత ఆరేడు నెలలుగా చేయడం లేదన్నారు. పంచాయతీ అధికారులు, సిబ్బంది ఎక్కడ ఉంటున్నారో అర్థంకాని పరిస్థితి ఉందన్నారు. అధికారులు స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గ్రామస్తులు ఇస్లావత్ వీరన్న, రవి, రామా, బానోత్ భద్రు, బాలాజీ, కిషన్, వీరన్న హెచ్చరించారు.

## పెట్రోల్ బంకు నిర్మాణ పనులను అడ్డుకున్న ప్రజలు

దమ్మపేటరూరల్, జూన్ 23 : దమ్మపేట బస్టాండులో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులను దమ్మపేట గ్రామ ప్రజలు సోమవారం అడ్డుకున్నారు. బస్టాండులో నిర్మిస్తున్న పెట్రోల్‌బంకుతో బస్టాండు లోపలకి బస్సులు వెళ్లి రావడానికి అడ్డంగా ఉంటుందని ప్రజలు ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి బస్టాండులో బంకు నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. పెట్రోల్ బంకు పెట్టుకోవడానికి ప్రైవేటు వ్యక్తికి బస్టాండు స్థలాన్ని అద్దెప్రాదిపదికన ఆర్టీసీ అధికారులు కేటాయించారు. నిర్మాణ ప్రదేశంలోనూ, ఆర్టీసీ డిపో మేనేజర్ వద్ద స్థలం ఎంత కేటాయించారు? ఎటువైపు కేటాయించింది? ఎన్ని సంవత్సరాలు కేటాయించారు? అనే వివరాలు లేకపోవడం గమనార్హం. ఆ వివరాలన్నీ సివిల్ డిపార్ట్‌మెంటు వద్ద ఉంటాయని త్వరలోనే వాటిని తెప్పిస్తానని రాజ్యలక్ష్మి తెలిపారు.